క్లుప్తంగా

అంగన్‌వాడీల సమ్మె నోటీసు

నకిరేకల్ : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు వంటిపాక వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ అధ్యక్షురాలు పాడిచేటి నాగమణి, వంటిపాక లలిత, సుభాషిణి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు

నల్లగొండ క్రైం : మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 15 మందికి కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు నల్లగొండ ట్రాఫిక్ సీఐ డానియల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకే నిత్యం పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

శాలిగౌరారం : యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం వల్లాల గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పాయిలి సాల్మాన్, గౌరవ అధ్యక్షుడిగా జిల్లా శ్యాంసన్, ఉపాధ్యక్షుడిగా మురళి, ప్రధాన కార్యదర్శిగా జార్జి, సహాయ కార్యదర్శిగా రూప, కోశాధికారిగా శ్యాంబాబు కార్యవర్గ సభ్యులుగా యేసురత్నం, జయపాల్, నాగరాజులు ఎన్నికయ్యారు.

నల్లగొండ టికెట్ వనమాలకే ఇవ్వాలి

నల్లగొండ : నల్లగొండ అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్‌ను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వనమాల రమేష్ నేతకు ఇవ్వాలని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షుడు చింతల వరప్రసాద్ కోరారు. నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రమేష్ కృషి చేశాడని పేర్కొన్నారు. నల్లగొండ సీటును అవసరమైతే బీసీలకు ఇస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పినందుకు వరప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

1న మహాధర్నా

మునుగోడు : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా బాధ్యులు కె. రత్నయ్య, గేర నర్సింహ కోరారు. బుధవారం మునుగోడులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

మర్రిగూడ : సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

టీడీపీ మండల కమిటీ ఎన్నిక

కేతేపల్లి : టీడీపీ మండల అధ్యక్షుడిగా బండపాలెం గ్రామానికి చెందిన దోనాల వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కేతేపల్లిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుండాల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా బాదిని భిక్షం గౌడ్, కార్యదర్శిగా వల్లపు నరేష్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో టీడీపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్కా రాంబనేష్, గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కరపత్రాల పంపిణీ

నకిరేకల్ : నకిరేకల్‌లోని డాక్టర్స్ కాలనీలో కాంగ్రెస్ నేత దైద రవీందర్ బుధవారం ఇంటింటా కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాలను పంపిణీ చేశారు. గార్లపాటి రవీందర్‌రెడ్డి, చనగాని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, వంటెపాక నక్షత్, నర్సింగ్ మహేష్, జావీద్ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

కనగల్ : పగిడిమర్రి గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ బాబు, సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, ఎంపీటీసీ ఎర్రమాద యశోదమ్మ, ఎర్రమద వెంకట్‌రెడ్డి వార్డు సభ్యులు, గోపాలమిత్రులు సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్ : ప్రధాని నరేంద్ర మోదీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించడాన్ని హర్షిస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ రాష్ట్ర నేత చేపూరి రవీందర్, పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్, మాస శ్రీనివాస్, గుడుగుంట్ల సాయన్న, జిల్లా ధాకయ్య, పల్లపు బుద్ధుడు, చెవుగోని నాగయ్యగౌడ్, పాలడుగు నగేష్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నాంపల్లి : పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కార్మికులు పల్లేటి హరికృష్ణ, వెంకటయ్య, స్వామి, యాదగిరి, రవి, మరియమ్మ, ఎల్లయ్య, గణేష్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి మోక్షం కలిగేనా !

- వాగు దాటేందుకు కష్టాలు పడుతున్న పగిడిమర్రి గ్రామస్తులు
- వర్షాకాలంలో రాకపోకలు బంద్
- రహదారి సౌకర్యం లేక ప్రజల అవస్థలు


వంతెన నిర్మాణం చేపట్టాల్సిన ప్రదేశం

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి–ఏమిరెడ్డి గ్రామాల మధ్య వంతెన లేక రైతులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాల సమస్యకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో అని వేచిచూస్తున్నారు. వాగు అవుతల పగిడిమర్రి గ్రామానికి చెందిన 200 మంది రైతుల 700 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. నిత్యం వాగు దాటి పంట పొలాలు సాగు చేయాలంటే కుస్తీ పట్టాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా రైతుల బాధలు వర్ణణాతీతం. వాగులో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను దాటుకుంటూ వెళ్తుండంతో చాలామంది రైతులకు తీవ్రగాయాలైన సంఘటనలు ఉన్నాయి. వాగు దాటే క్రమంలో పశువులకు సైతం గాయాలు అవుతున్నాయి. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న వారే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు దాటాలంటే ఒకరికొకరు సహకారం ఉండాల్సిందేనని వాపోతున్నారు. రేషన్ దుకాణం పగిడిమర్రిలోనే ఉండడంతో ఏమిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారు వాగు దాటి రాలేక బియ్యాన్ని తీసుకోలేక పోతున్నారు.

అదనపు ఖర్చులు ఇవ్వాల్సిందే...

వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు మందు బస్తాలు, పండించిన పంటను తీసుకురావాలంటే ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఆటోలకు అదనపు ఖర్చులు ఇవ్వాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ భూములకు వంతెన లేకపోవడంతో చుట్టూ 5 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

వంతెన నిర్మిస్తే తగ్గనున్న దూరం...

పగిడిమర్రి–ఏమిరెడ్డిగూడెం గ్రామాల మధ్య వంతెన నిర్మిస్తే చండూరు నుంచి నల్లగొండకు వచ్చే ప్రయాణికులకు 5 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీంతోపాటు రైతుల ఇబ్బందులు తొలగుతాయి. అదేవిధంగా నల్లగొండ మండల పరిధిలోని కోదండపురం, శనిగూడెం, అనంతారం గ్రామాల రైతులకు ప్రయాణం సులువుగా ఉంటుంది. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయంలో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. లోలెవల్ వంతెన నిర్మాణానికి రూ.5కోట్ల 90 లక్షల నిధులు కావాలని ప్రతిపాదనలు పంపారు. అయినప్పటికీ వంతెన నిర్మాణానికి మోక్షం కలగలేదు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



వాగుపై వంతెన లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామస్తుల కష్టాలు తీరతాయి.

–ఎర్రమాద వెంకట్‌రెడ్డి రైతు పగిడిమర్రి

ప్రతిపాదనలతోనే సరిపెడుతున్నారు



గ్రామంలో వంతెన నిర్మించాలని మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిల దృష్టికి తీసుకుపోయాం. కానీ వంతెన నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. ప్రతిపాదనలతోనే సరిపెడుతున్నారు తప్ప సమస్య పరిష్కారం కావడం లేదు.

–మాజీ సర్పంచ్ గోలి జాగల్‌రెడ్డి పగిడిమర్రి

ప్రతిపాదనలు పంపాం



పగిడిమర్రి వాగుపై వంతెన నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు అవసరమని 6 నెలల క్రితం ప్రతిపాదనలను పంపాం. దీంతోపాటు రాంచంద్రపురం–కొప్పోలు గ్రామాల మధ్య లోలెవల్ కాజ్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే వంతెన నిర్మాణానికి అనుమతులు వస్తాయి.

–శ్రీనివాస్, పీఆర్‌ఏఈ, కనగల్

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మర్రిగూడ : యూత్ కాంగ్రెస్ మండల కమిటీని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి గణేష్, తిరగోని శివ, నాగిళ్ల పరమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కారింగు దేవేందర్, ఉపాధ్యక్షులుగా సిలివేరు ధర్మ, వెంకటంపేట దశరథ, సిరసవాడ ప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్నాటి నాగార్జున ఎన్నికయ్యారు. అంతకుముందు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.రంగారెడ్డికి యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, కోశాధికారి కొట్టం శ్రీనివాస్, ఐతరాజు రమేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నాంపల్లి : పొగాకు, తాంబాకు, సిగరెట్లు తాగడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని మండల వైద్యాధికారి మహ్మద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం పెద్దాపురం గ్రామంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. డాక్టర్ విజయవర్మ, డాక్టర్ మేనక, ప్రిన్స్‌పాల్ కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

మునుగోడు : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ స్థానాన్ని పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించారని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని కార్యకర్తలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్ అన్నారు. బుధవారం మునుగోడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద 65 నంబరు జాతీయ రహదారిపై బుధవారం జిల్లా పోలీసులు, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో వెళ్తున్న ప్రతి ప్రైవేటు వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. వ్యక్తిగత వాహనం పేరుతో రిజిస్ట్రేషన్ నమోదు చేయించి అక్రమంగా ప్రయాణికులను తీసుకెళ్తున్న వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. ఆయా వాహనాల్లోని ప్రయాణికులను కిందకు దింపి ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించి వారి గమ్యస్థానాలకు పంపించారు. తనిఖీల్లో జిల్లా పోలీసు, ఆర్టీసీ అధికారులు ఖలీల్ ఉల్లాఖాన్, ఖదీర్, పరమేష్, సుధాకర్, రాములు, నిరంజన్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన

కనగల్ : తేలకంటిగూడెం గ్రామంలో నిర్మించనున్న పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌కు స్థలాన్ని హెల్త్ డీఈ లాల్ బుధవారం పరిశీలించారు. బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బైరగోని వెంకన్న, ఏఈ జితేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బుర్రి శ్రీమాన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘చెరుకు’ జన్మదిన వేడుకలు

నకిరేకల్ : టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలను నకిరేకల్ పట్టణంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తన స్వగృహంలో చెరుకు సుధాకర్ కేక్ కట్ చేశారు. ఆయనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, సుంకరబోయిన నర్సింహ, పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్‌రెడ్డి, లింగాల వెంకన్న కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చెరుకు లక్ష్మీ, సంపత్, ముక్కాముల శ్రీను, విప్లవ్ కుమార్, నాగేంద్రబాబు, సోహెల్, సందీప్, సంతోష్, మహేష్, సాయి, ప్రశాంత్, గోపి పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న కొండేటి మల్లయ్య

పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు


నల్లగొండ : విపస్య పాఠశాలలో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు


చిట్యాల: వెలిమినేడు విజయవాణి విద్యానికేతన్ పాఠశాలలో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు


శాలిగౌరారం : గీతాంజలి పాఠశాలలో..


మర్రిగూడ : అంగన్‌వాడీ కేంద్రంలో..

నల్లగొండ : మున్సిపాలిటీ పరిధిలోని విపస్య స్కూల్‌లో బుధవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భరస్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం రాఖీ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీలు కట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరి రాజు, ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత, స్రవంతి, సుచరిత, మాధవి, ప్రవళిక పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం బుధవారం సామూహిక రాఖీ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బాలురకు రాఖీలు కట్టారు. పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

మర్రిగూడ : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రక్షా బంధన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాఖీ కట్టగా వార్డు మెంబర్ పానుగోటి రజిత 15 మంది చిన్నారులకు పలకలు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విమలాదేవి, లక్ష్మీ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు


చండూరు పోలీస్ స్టేషన్‌లో బీఎస్పీ నాయకులు

చండూరు : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం సూర్యాపేటలో నిరసనకు బయలుదేరిన బీఎస్పీ నాయకులను చండూరులో పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నేరెళ్ల ప్రభుదాస్, ఉపాధ్యక్షుడు కదారి సైదులుయాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు బుషిపాక మాణిక్యం, అన్నిపాక శంకర్‌లు ఉన్నారు.

చిట్యాల : వట్టె జానయ్యపై కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ బీఎస్పీ పిలుపు మేరకు చలో సూర్యాపేట కార్యక్రమంలో పాల్గొనకుండా చిట్యాల మండలంలోని పలువురు బీఎస్పీ నాయకులను బుధవారం చిట్యాల, నార్కట్‌పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, తదితరులను అరెస్ట్ చేసి చిట్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా చిట్యాల మండలానికి చెందిన మరికొందరు బీఎస్పీ నాయకులను నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కనగల్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు సూర్యాపేటకు బయలుదేరుతున్న కనగల్ మండల బీఎస్పీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీఎస్పీ మండల అధ్యక్షుడు కొండ నరేష్ తదితరులు ఉన్నారు.

యాదవ సంఘం నాయకుల అరెస్ట్

వట్టె జానయ్య అరెస్ట్‌కు నిరసనగా కనగల్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు మేకల యాదన్న పిలుపు మేరకు కనగల్ చౌరస్తాలో యాదవ సంఘం నాయకులు ధర్నా చేస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు జెట్టి శ్యాంసుందర్‌యాదవ్, యాదవ యువజన సంఘం అధ్యక్షుడు మండలి పరమేష్ యాదవ్, సొసైటీ అధ్యక్షుడు ఏటెల్లి సైదులు, మేకల ఏడుకొండలు, మండలి రాజు, రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, కృష్ణయ్య, చంద్రయ్య, యాదయ్య ఉన్నారు.

నాంపల్లి : వట్టె జానయ్యకు మద్దతుగా సూర్యాపేటకు వెళ్తున్న నాంపల్లి మండల బీఎస్పీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో పల్లేటి వినోద్‌కుమార్, ఎదుళ్ల పృథ్విరాజ్ తదితరులు ఉన్నారు.

వట్టె జానయ్యపై కేసులు ఎత్తి వేయాలి

నార్కట్‌పల్లి : వట్టె జానయ్యపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని నార్కట్‌పల్లి మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షుడు మట్టిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాదవ సంఘం మండల ఉపాధ్యక్షుడు మేడబోయిన నాగరాజు, ఇట్టబోయిన మహేష్, జాల సైదులు, నరసింహ, రాంబాబు, బద్దుల భిక్షం పాల్గొన్నారు.

దళితులు ఐక్యమై బీఆర్‌ఎస్‌ను గద్దె దించాలి


దరఖాస్తులు స్వీకరిస్తున్న గోలి ప్రభాకర్

కట్టంగూర్ : దళితులు ఐక్యమై త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గద్దె దించేందుకు కృషిచేయాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గార్లబాయిగూడెం గ్రామంలో ఎస్సీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వారి దరఖాస్తులను కలెక్టర్‌కు అందజేస్తానని తెలిపారు. అనంతరం దళితుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయన వెంట బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు చిన్నేని జానయ్య, శిరిషాల జనార్దన్, నర్సింహ, సతీష్ ఉన్నారు.

అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : అర్చకుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే కోటా కింద రూ.15 లక్షలతో బ్రాహ్మణ సంఘ భవనం నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాల్లో పూజారులకు సీఎం కేసీఆర్ ధూప దీప నైవేద్యం పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం కింద అర్చకులకు రూ.6 వేల నుంచి 10 వేల వరకు వేతనం పెంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి, శ్రీ గాయత్రి వైదిక బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు దుర్గి మురళీధర్ శర్మ, కృష్ణ, చంద్రమౌళి, వావిలాల రామలింగయ్య, నాగఫణి, సూరి, సోమేశ్వర్, ఆనంద్, నాగభరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


క్రీడా సామగ్రి అందజేస్తున్న కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి

చండూరు : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం, పుల్లెంల, ఇడికూడ, నెర్మట, తుమ్మలపల్లితోపాటు పలు గ్రామాల్లో యువతకు, విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ యువత క్రీడల్లో ముందుండాలని, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. అదేవిధంగా ప్రైమరీ, జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్యారం బోర్డ్స్, చెస్, క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ కిట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, అనిల్‌రావు, మధు, బీఆర్‌ఎస్ ప్రచార కార్యదర్శి సతీష్ కుమార్, యాదయ్య, సర్పంచులు బరిగల యాదమ్మ, సంధ్యారాణి, నల్ల లింగయ్య, నర్సింహారెడ్డి, తిప్పర్తి దేవేందర్, వెంకట్‌రెడ్డి, కురుపాటి రాములమ్మ పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ


బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న ఏఓ

చిట్యాల : మండల వ్యాప్తంగా బుధవారం వరకు 2493 మందికి చెందిన రైతుల ఖాతాల్లో రూ.13.66 కోట్ల రైతు రుణమాఫీ నగదు జమ అయినట్లు చిట్యాల ఏఓ పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకులో రైతుల రుణమాఫీ వివరాలను బుధవారం ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణమాఫీ పొందిన రైతులంతా వెంటనే తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించుకుని వివరాలు తెలుసుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే బ్యాంకు మేనేజర్‌లతో పాటు ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. రుణమాఫీ పొందిన రైతులు తిరిగి పంట రుణాలు పొందవచ్చునని ఏఓ తెలిపారు. ఆయన వెంట ఏఈఓ వీణకుమారి ఉన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : ఐటీ హబ్ నుంచి పానగల్ ఉదయ సముద్రం వరకు చేపడుతున్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఐటీ హబ్ పక్కన జరుగుతున్న రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో వారంలో ఐటీ హబ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రభుత్వం నుంచి రోడ్డు నిర్మాణ పనుల కోసం రూ.30 కోట్లు విడుదల చేయించినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న వైకుంఠధామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల, బొల్లేపల్లి, కట్టంగూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కె కృష్ణారెడ్డి, జనగాం వెంకన్న, మండల అధ్యక్షుడు కొండ శంకర్, ప్రధాన కార్యదర్శులు ఎస్ నారాయణ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక చేయూత

చిట్యాల : పట్టణానికి చెందిన ముషం అశోక్ కుమారుడు జయకిషన్ ఇంజనీరింగ్ ఈఈఈలో సీట్ సాధించాడు. కానీ కాలేజీలో చేరేందుకు తగిన ఆర్థిక స్తోమత లేదు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ.10 వేల నగదును బుధవారం విద్యార్థి కిషన్‌కు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అందజేశారు. మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులుయాదవ్, ఎడ్ల శ్రీశైలం, కసిరెడ్డి రాజు, అన్వర్ పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

కనగల్ : క్రీడలతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీ కరీంపాష అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంఈఓ తరి రాములు మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను డివిజన్ స్థాయికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేఖర్, కుంభ నర్సిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సాధిక్, పలు పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలి

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని మీ సేవ నిర్వాహకులు బుధవారం కేతేపల్లి తహసీల్దారు మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మీ సేవ నిర్వాహకులు మాట్లాడుతూ 2010లో ఉన్న సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటు, కమీషన్లు పెంచాలని కోరారు. ప్రతి మీ సేవ యజమాని కుటుంబానికి హెల్త్‌కార్డు మంజూరు చేయాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్, ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు సీహెచ్.జానయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

శాలిగౌరారం : గృహలక్ష్మి పథకం దరఖాస్తులను బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి విచారణ నిర్వహించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎంపీడీఓ కార్యాలయంలో నివేదికలను అందజేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు అశోక్ తెలిపారు.

గృహలక్ష్మి దరఖాస్తుల ఆన్‌లైన్

మర్రిగూడ : గృహలక్ష్మి పథకానికి మండలంలో 2146 మంది ప్రజలు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులను పరిశీలించి గ్రామాల్లో సర్వే చేపట్టారు. అనంతరం 1889 మందిని అర్హులుగా గుర్తించారు. అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. బుధవారం 1500 పైగా దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయినట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

ఐద్వా సభ్యత్వ నమోదు

శాలిగౌరారం : ప్రజలకు రేషన్‌షాపుల ద్వారా 14 రకాల వస్తువులు అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యవర్గ సభ్యురాలు చెన్నబోయిన నాగమణి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిర, వెంకటమ్మ, పూలమ్మ, లక్ష్మమ్మ, అంజమ్మ, మౌనిక, యాదమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

మర్రిగూడ : వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని సరంపేటలో గ్రామస్తులు బుధవారం కప్పలకు పెళ్లి చేసి కప్పకాముడు ఆడారు. మహిళలు బిందెలతో నీరు తీసుకొచ్చి వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థించారు. పాయసాన్ని గ్రామంలో వీధుల వెంట పంచిపెట్టారు.

గొర్రెల పంపిణీ

నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన 36 యూనిట్ల గొర్రెలను బుధవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ బెక్కం రమేష్, ప్రభాకర్‌రెడ్డి, గడ్డి పుల్లయ్య, జంగయ్య, నల్లపు వెంకటేశ్వర్లు, మారగోని యాదయ్య, చాట మారయ్య, నగేష్, మల్లయ్య పాల్గొన్నారు.


గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్వేత